Regd. No. H/NL 18

విడిప్రతి 40 పైసలు

శుక్రవారం 16-8-74

**ఆల్‌విటాల్**

నరముల పటుత్వము, రక్తపుష్టి శీఘ్రశక్తి కలిగించి నూతనతేజస్సు నొసంగును.
220 మి. లీ. రూ 6-00 లు
450 మి. లీ. రూ 12-00 లు
అన్ని మందులషాపులలోను దొరకును
కోరినవారికి వి. పి. లో గు ఉచితం.
వి. యస్. శర్మా
రాయాజీవీధి, నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 33

**పవర్ కెపాసిటర్స్**

'సాష్టా'- పెట్రోల్ పేపర్, 'ఆటోఫిన్'- ఆటోమాటిక్ హెక్సైటు డివ్వర్, సింగిల్ ఫేజింగ్ ప్రివెంటర్స్, ఓల్టేజి స్టెబిలైజర్సు, వైండింగ్ వైర్సు, మరియు ఇండస్ట్రియల్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్సు మా వద్ద కలవు.

పెటర్ ఎలక్ట్రిక్ ప్ర. లి.,
కన్సల్టింగ్ ఇంజనీర్స్
జిల్లా కోర్టు యెదుట — నెల్లూరు-3.

# నెల్లూరు మంత్రిత్వం ఊహల్లోకూడాలేదా?

# మంత్రివర్గంలోకి వచ్చేవారేగాక, పోయేవారుకూడా?

లోకమంతా మాయగాను, భ్రాంతిగాను భావించే ఒక అద్వైత సన్యాసి పిచ్చెత్తిన ఏనుగునుండి ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగెత్తుతుంటే, మరొక వ్యక్తి ఎందుకు మిథ్యయైన ప్రాణాలు రక్షించుకొనేందుకు పరుగెడతావు అన్నాడట ఎగతాళిగా. "గజంమిథ్య పలాయనం మిథ్య" అని తడుముకోకుండా సమాధానమిచ్చాడట ఆ సన్యాసి. అద్వైతుల మిథ్యావాదం బూటకంగా నిరూపించడానికి యీకథ చెప్తుంటారు.

మంత్రివర్గ విస్తరణ వార్తలను ఖండిస్తూ ముఖ్యమంత్రి వెంగళరావు చెప్పిన జవాబు యీ కథనే గుర్తుచేస్తుంది. ఆగాల్సిన మంత్రివర్గ విస్తరణ తప్పదు; అయినా ఆ వార్తలు నిజంకాదని చెప్పాలి. ముఖ్యమంత్రి జవాబుమాత్రం చాలా లౌకికంగా ఉంది.

పత్రికలలో పలుమార్లు ప్రస్ఫుటంగా వెలవడిన వార్తల నిజానిజాలు ఏమిటని శాసనసభలో శ్రీ సి. వి. కె. రావు ముఖ్యమంత్రి వైపుచూస్తూ సభాపతి రంగారెడ్డిని అడిగారు. శాసనసభలో ప్రశ్నలు వేసినా, సమాధానాలు చెప్పినా సభాపతికే. సమావేశాలు జరుగుతుండగా మంత్రివర్గ విస్తరణ శాసనసభలో ప్రకటించకుండా జరిగితే సభాహక్కుల భంగంగా పరిగణన అవుతుందికదా.

అందుకే వెంటనే ముఖ్యమంత్రి మంత్రివర్గ విస్తరణ వార్తలు వాస్తవం కాదని సభకు తెలియచేశారు; కొందరు మంత్రుల శాఖల మార్పులు మాటకూడా నిజంకాదన్నారు. అయితే మరి కొత్తమంత్రులను వేసుకోవడంలేదా? 'మంత్రివర్గ విస్తరణ చేయాలన్నప్పుడు చేస్తాము! చేస్తే చెబుతాముకదా!' అన్నారు. ఒక్కటి నిజం. మంత్రివర్గ విస్తరణ జరుగుతుందన్న వార్తలు పత్రికల్లో పడ్డాక తమ నివాస గృహం 'గ్రీన్‌లాండ్స్' వద్ద రద్దీ ఎక్కువైందని ముఖ్యమంత్రి చెప్పినమాటమాత్రం నిజం. నిరుద్యోగులైన రాజకీయనాయకులంతోమంది ఉన్నారుకదా!

ఇంతకూ ఆ సంస్థలో ముఖ్యమంత్రి ప్రకటన ఎవ్వరినీ నిరుత్సాహపరచలేదు. ఎందుకంటే ఎవరి ఆశలు వారివి. రాజకీయవర్గాల్లో నిజానికి కొత్తమంత్రులు ఎవరనే విషయంలో సంచలనం ఇంకా హెచ్చుయింది. అందులోనూ మూడుమాసాలుగా యీ ప్రసక్తి తెచ్చినవారు లేకపోయారేమో, కొత్తమంత్రుల నియామకం వార్తలు చాలామందికి కొత్త పెళ్ళికొడుకు పొంపారు నిస్తున్నాయి. కొందరు అసలు పల్లకీ ఊరేగింపు ఊహాలతో మనస్సులు నింపుకుంటున్నారుకూడా!

కాని కొత్తమంత్రులు వస్తారనే ఊహాగానాలతోపాటు కొందరు ఉన్న మంత్రులు ఊడతారని, ఇంకా కొందరికి శాఖలమార్పు తథ్యమని రాజకీయ వర్గాలలో వదంతి. పూర్వపు కార్మికమంత్రి అంజయ్య, జరిగేషను మంత్రి నరసారెడ్డి కొత్తమంత్రుల లిస్టులో వుండవచ్చు. ప్రస్తుతపు కేంద మంత్రి లక్ష్మణదాసు, దేవాదాయశాఖమంత్రి సాగి సూర్యనారాయణరాజు మంత్రులుగా ఉండరని అంటున్నారు.

శ్రీకాకుళం జిల్లాపరిషత్తు మాజీ అధ్యక్షుడు శ్రీరాములు మంత్రి కావచ్చునట.

**మా హైదరాబాదు విలేఖరి**

మరి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మాదనేని వెంకటనారాయణ కలవరించటున్నారు ఆయనకూ మంత్రిత్వం తధ్యం అంటున్నారు. ఆయన కార్యదర్శి ప్రగ

—కొరవ 7 పేజీలో

మంచి అవకాశం అధిక లాభసాటి పొదుపు పథకం

## శ్రీ నవభారత ఫైనాన్స్ కార్పొరేషన్

చిన్నబజారు - నెల్లూరు.

బెనిఫిట్ కం సేవింగ్స్ స్కీము

**12-9-74 గురువారం ఉ. 11 గం॥కు నెల్లూరు టౌనుహాలులో**

ప్రథమ డ్రా జరుపబడును.

పై స్కీములో చేరదలచిన సభ్యులు కార్పొరేషను ఆఫీసునందు పైకముచెల్లించి బాండ్లు తీసుకోవలయును.

— భాగస్థులు —

సోమిసెట్టి చినకొండయ్య
నవభారత హాల్ ఫోను: 518
చిన్నబజారు, నెల్లూరు

చవల వెంకటేశ్వర్లు
క్లాత్ మర్చంటు
చిన్నబజారు, నెల్లూరు

వాయిగండ్ల రామయ్య
సంతపేట నెల్లూరు

రాచపూటి నరసింహులుసెట్టి
ప్రొ: ప్రసాద్ సిల్వర్ ప్యాలెస్
నెల్లూరు ఫోను: 850 పి.పి.

సొల్లేటి వెంకటసుబ్బారావు
శ్రీ రమేష్ మెటల్ స్టోర్సు
చిన్నబజారు, నెల్లూరు

అడప ఆదిశేషయ్య
క్లాత్ మర్చంట్సు ఫోను: 1151 పి.పి.
అల్లగానిపాడు, కోవూరు తా॥

మునగా శ్రీరాములు
ప్యాడీ అండ్ రైస్ మర్చంట్సు, ఫోను: 96
కోవూరు, నెల్లూరుజిల్లా.

ఎ. పుష్పలత
W/O పుండరీకాక్షం, B. COM. ఫోను: 1151
జనార్దనాపు ప్రాక్టీసనరు, బృందావనం, నెల్లూరు.

మునగా వెంకటశేషయ్య
కృష్ణా జ్యూయలరి
చిన్నబజారు, నెల్లూరు.

# అధికార వ్యామోహంతో పిచ్చి చేష్టలు చేస్తున్న వారందరికీ నిక్సన్ రాకడ పోకడ పెద్ద గుణపాఠం!

ఈ వంక్తులందేనరికి ప్రపంచంలో పత్రికలన్నీ పొద్దు నామస్మరణ చేస్తూ వుంటుని నిగ్సన్ దిగినా నిగ్సన్ పాలసీలు



దిగిపోయిన నిక్సన్

అమల్లో వుంటవి. ముఖ్యంగా రష్యాతో—చైనాతో సంబంధాలు భద్రంగా వుంటవి. రష్యాలో క్రూషేవ్ విషయంలో ఇంతే జరిగిందిగదా! పార్టీలో అతడి ధోరణిపై అయిష్టం కలిగింది. అంతట, ఆతణ్ణిదించి, అతడి పాలసీనే అనుసరించారు, అనుస రిస్తున్నారు.

నిగ్సన్ రాకడ, పోకడ అధికార వ్యామోహంతో పిచ్చిచేష్టలు చేస్తున్నవారి కందరికీ—ముఖ్యంగా ప్రజాస్వామిక రాజ్యాలలో—ఒక పెద్ద గుణపాఠం. వారికేగాక వారిని నమ్ముకొని అటులాడే తాబేదార్లకు, వందిమాగధులకు పెద్ద గుణపాఠం.

అందుకే అన్నారు పెద్దలు: 'అధికారాంతమునందు జూడవలె ఆ య య్య సౌభాగ్యముల్!'

కొంతకాలం అందరినీ, చాలాకాలం కొందర్నీ వమ్మపెట్టవచ్చునుగాని ఎల్లకాలం అ దరిని మభ్యపెట్టలేవు – అనే వాక్యం ఇంగ్లీషువాళ్లో ప్రత్యేకంగా వాడుకలో వున్నది కాని, అది అన్ని సీమలకూ వర్తించేదేగదా!

• • •

అమెరికా – రష్యాల సఖ్యం నిగ్సన్ అనంతరం చెక్కుచెదరక పోయినా, ఎవరి జాగ్రత్తలో వారు వుంటూనే వుంటారు. అందుకనే, పశ్చిమాసియాలో (ఇజ్రాయిల్ - అరబ్బీరంగాన) రష్యా కంటె అధికంగా అమెరికా ప్రయోజనాన్ని పొందిన మీదట, కొంతకాలం వేచివుండి, పాలస్తీనా విమోచన సమితిని సోవియట్ యూనియన్ ప్రోత్సహించినది. మాస్కోలో ఆ సమితికి కార్యాలయాన్ని నెలకొల్పినది. వారైనా చివరకు సాదత్ చేసిన పనే చేస్తారు. కాని, తర్వాలంగా ప్రపంచ రాజకీయంలో ఈ దర్శ విషగ్గా కలిసివస్తుంది.

పాలస్తీనా విషయమే అంతా మరచి పోయినారు. ఎన్నో ఒప్పందాలు జరిగినవి; యుద్ధ విరమణ ప్రాంత నిర్ణయంపై రభసలు అందులో నడిచినవేగాని, పాలస్తీనా గొల్లా దశాం ప్రసక్తేలేదు. కాగా, అరబ్బీ రాజ్యాలు ఈ దళాలంటే 'హీరోలుల మాదిరి'గా పరిగణించడం ప్రారంభించి నవి. అంతట ఈ దళాలు ఇజ్రాయిల్‌పైనా, అరబ్బీ సీమలపైనా, పెద్దరాజ్యాలపైనా అని లేని నిరంతర ప్రతీకారం సాగించినవి. ఈ దళాలంటే భయమేగాని ఆదరంలేదు. అటువంటి స్థితిలో రష్యా ఈ దళాలను రక్షించినది. వీటికి మాస్కోలో రేపాల్చినది. వ్యతిరేకను సమర్థించినది.

• •

ఇటులో అరబ్బీ రంగాన మరొక గందరగోళం మొదలైనది. సాదత్ (ఈజిప్టు) రష్యా చేయుటా జడిసుంది

—కొరవ 8 వ పేజీలో

ఉండి జగన్నాథం

## మళ్లీ ఆగస్టు పదిహేను!

'కోణార్క్'

ఆనాటి ఆగస్టు పదిహేను—
కంబళి కప్పుకొన్న జడతాపిశాచంలా
చీకటి దొంతరలతో. తెరలతో సుషుప్తి
జగత్తునంతా మ్రింగి నెమరేస్తూన్న సమయాన,
శాంత్యహింసాధర్మాల భారత వైభవ్య మత్తేభం
నిర్భర నిష్ఠుర పరదాస్యశృంఖలాలు 'పెటిల్లున' త్రెంచి,
దిగ్దిగంత భిత్తికల జయభాగేలా ఘీంకరించగానే
స్వాతంత్ర్యలక్ష్మి కరకంకణ నిక్వాణాలు
ఎదఎదలో సరిగమలై ధ్వనించినరోజు
నరుడిలోని చైతన్య మృగేంద్ర నఖరనఖచ్ఛటాసందోహాలు
'అస్తమించని రవి'ని అతల కుతలాలకు తొక్కి,
ఆ అరుణారుణ రుధిరంలో చరిత్ర పుటల్ని
రక్తాంకాంకితంగా, స్వర్ణాక్షరాంకితంగా మార్చుకొన్నరోజు
ఈనాటి సుస్నిగ్ధ దీపావళికల మల్లికల సౌగంధాలు
నాతల్లి చిరతప్త నిర్భగ్న హృదయాన్ని
అణువణువునా, మృదుమృదువుగా స్పర్శించి
కోటికల్యాణభావాల ఝరీవాహాలు ఉరకలెత్తించినరోజు
ఆ సముద్వేల్లితమైన ప్రతి భారతాత్మలో
చెరోవైపు బోసితాతపుననా—బోసుబాబునూ
దేశబంధునూ—భగతసింగునూ
దర్శించి, పులకించి, కళ్ళు నిమీలించినరోజు
శిపికస్నిగ్ధతో చెక్కిళ్ళు జలకమాడించినరోజు

ఈవేళ—
పాటిజగత్తు నవోదయ కాంతికిరణంలా
బ్రహ్మాండ కర్పరాలు ఛేదించి దూసుకెళుతూంటే
నేను—మట్టిపాములా—పాతాళపు పొరల్లోకి,
చీకటిఅరల్లోకి—దూరిదూరి ముడుచుకొంటూన్నవేళ
తలవెంట్రుకలన్నీ గుండుసూదులైనపుడు
తట్టుకోలేక పట్టు మరిలేక
పిచ్చిమర్కటంలా చిందులేస్తున్నవేళ
వెన్నెముకను చుట్టుకొన్న ప్రేవులతంత్రులమీద
నిరాశానిస్వనాలు పల్కిస్తూన్నవేళ
నిష్ఠురనిశ్వాస దంష్ట్రికలకొరగా కాలిపోతూన్నవేళ
మళ్ళీ పాతతలపుల తలుపులు తెరుస్తోంది—తొలుస్తోంది
గుండెల్లో గునపాలు దూస్తోంది
ఘోరంగా ప్రాణాలు తీస్తోంది!


# చిత్రమే మరి!

## స్టేట్ బ్యాంకు రెకరింగ్ డిపాజిటు స్కీములో

## నెలకు 10 రూపాయల వంతున కడితేచాలు; అది రూ 414 లు అవుతుంది!

మీరు నెలకు రూ 10 లు దాస్తే, అది 36 నెలల్లో రూ 360 లు మాత్రమే అవుతుంది అదే స్టేట్ బ్యాంకు రెకరింగ్ డిపాజిట్ స్కీములో అయితే రూ 414 లు అవుతుంది!

క్రమబద్ధంగా పొదుపుచేసుకోడానికి ఈ స్కీము దోహదమిస్తుంది. చక్రవడ్డీతో, మీ చిన్న పొదుపు మొత్తం ఎంతగా పెరుగుతుందో చూడండి. పొదుపుచేసే అలవాటే లాభాలు తెస్తుంది!

పొదుపుకు మీరు ఇప్పుడేపూనుకోవచ్చు. నెలకు 5, 10, 20... ఈవంతున రూ 1000 ల వరకు; 12, 24, 36, 48 లేక 60 మాసాలు కట్టవచ్చు.

★ 12 సం॥ వయస్సుగల మైనర్లుకూడా యీ స్కీములో చేరవచ్చును.

**నెల్లూరులోని రెండు స్టేట్ బ్యాంకి శాఖలలో** (ఒకటి బారకాసు; రెండవది రైల్వే ఫీడర్స్ రోడ్డు– అమెరికన్ ఆస్పత్రి ఎదురుగా) **దేనిలోనైనా డిపాజిట్ ప్రారంభించండి!**

### రెకరింగ్ డిపాజిట్లు ఫలించిన తర్వాత చెల్లించబడే మొత్తాలు

| నెలకు కట్టవలసిన మొత్తం రూ | 12 నెలలు | 24 నెలలు | 36 నెలలు | 48 నెలలు | 60 నెలలు |
|---|---|---|---|---|---|
| 5 | 63 | 130 | 207 | 289 | 378 |
| 10 | 125 | 261 | 414 | 577 | 757 |
| 15 | 188 | 391 | 620 | 866 | 1,135 |
| 20 | 250 | 521 | 827 | 1,155 | 1,513 |
| 25 | 313 | 652 | 1,034 | 1,444 | 1,891 |
| 30 | 376 | 782 | 1,241 | 1,732 | 2,270 |
| 35 | 438 | 912 | 1,447 | 2,021 | 2,648 |
| 40 | 501 | 1,043 | 1,654 | 2,310 | 3,026 |
| 45 | 564 | 1,173 | 1,861 | 2,599 | 3,404 |
| 50 | 626 | 1,304 | 2,068 | 2,887 | 3,783 |
| 60 | 751 | 1,564 | 2,481 | 3,465 | 4,539 |
| 70 | 877 | 1,825 | 2,895 | 4,042 | 5,296 |
| 80 | 1,002 | 2,086 | 3,308 | 4,620 | 6,052 |
| 90 | 1,127 | 2,346 | 3,722 | 5,197 | 6,809 |
| 100 | 1,252 | 2,607 | 4,135 | 5,775 | 7,565 |

స్టేట్ బ్యాంక్



విద్యానగర్ నేత్రశిబిరంలో: ఎం. పి. జనార్దనరెడ్డి, పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి, డాక్టరు పి. రంగారెడ్డి, కలెక్టరు ఓబయ్య, గవర్నరు కె. కె. షా, మంత్రి కె. రాజమల్లు, డాక్టరు పి. శివారెడ్డి.

# నేత్రపర్వం విద్యానగర్ నేత్రశిబిరం!

"రెండు కళ్ళూలేవు నారాయణా!"
"కళ్ళులేని కబోదిని తల్లీ!"

—ఈ అభాగ్యపు ఆర్తనాదాలు ఈ నిర్భాగ్యదేశంలో తప్ప మరెక్కడైనా విన వస్తాయా? మనిషికి కళ్ళు లేకపోవడమొక శాపమైతే, దాన్ని కడుపునింపుకో డానికొక వరంగా ఉపయోగించుకునే అనాథజాతి ఇంకొకటివుందా? 'సర్వేంద్రియాణాం నయనం ప్రధానం' అని ప్రవచించిన ఈ దేశంలోనే ప్రపంచ అనాథ జనాభాలో ఎనభైశాతం వున్నారు. అందులోనూ అధికభాగం గ్రామప్రాంతీయులు, నిరుపేదలు. కంటికి జబ్బుచేస్తే, పశ్చారమే వస్తే వసర్ధతో, నాటువైద్యంతో, అదీకాకపోతే సుబ్బరాయుడికి మొక్కుకునో నయం చేసుకోవాలనే ఆటవిక దశను దాటలేని దేశంమనది. మరి మనకు ఉచిత నేత్ర శిబిరాలు తప్పవు; దృష్టిదానయజ్ఞాలూ తప్పవు; ప్రభుత్వం చేయాల్సినవని రోటరీలాంటి సేవాసంస్థలు చేపట్టకా తప్పదు.

మీకు ఆశ్చర్యం కలగడంలేదా- నెల్లూరు జిల్లాలో మారుమూల గ్రామమైన విద్యానగర్లో ఒక ఉచితనేత్ర శిబిరం నిర్వహిస్తే, అందులో వైద్యానికి మధ్యప్రదేశ్ నుండి ఒకరు వచ్చారంటే? మద్రాసునుండి నల్గురు వచ్చారంటే? బిహారుజిల్లా నుండి 96, ఒంగోలు జిల్లానుండి 41, కడపనుండి 33, కృష్ణనుండి 3, తూ. గోదావరి నుండి 1, ప. గోదావరి నుండి 2, గుంటూరు నుండి 1 వచ్చారంటే?

ఐతే ఈ రామందాడికి కారణం—మన అరకొర వైద్యసౌకర్యం మాత్రమేకాదు; పద్మశ్రీ డాక్టర్ పి. శివారెడ్డి పేరు ప్రఖ్యాతులుకూడా! ఆయన పేరు వినబడితే చాలు, గుడ్డికన్ను దొడ్డకన్ను అయ్యేట్టుంది! ఒక సంస్థలాంటి వ్యక్తి ఆయన.



గూడూరు రైతు సంఘంవారు రోగుల అద్దాలకై యిచ్చిన విరాళాన్ని గూడూరు సబ్‌కలెక్టర్ వి. దానంకు అందజేస్తున్న గవర్నరు షా.

శివారెడ్డిని సాధించుకు రావడమే విద్యానగర్ రోటరీయన్ల గొప్ప! జనార్దనరెడ్డి రాజ్యసభ సభ్యత్వం సార్థకమవుతుందో కాదో కాని, రోటరీ సభ్యత్వానికి మాత్రం సార్థకత చేకూరింది. విద్యానగర్ రోటరీది పేరు; వారూరు సంస్థలది కృషి. నిజానికి పదిరోజులూ విద్యానగర్ 'వైద్యనగర్' అయిపోయిందంటే అది అతిశయోక్తికాదు, ఆ 'వైద్యనగర్' నేత్రశిబిరం నేత్రపర్వంగా వుండిందన్నా అతిశయోక్తికాదు. వారాదీయులకు బద్ధ వ్యతిరేకులం, నిశిత విమర్శకులం కూడా అభినందించక తప్పనిగొప్పపని అది. వారాదు సంస్థల ద్వారా ఏదైనా సేవ జరుగుతుంటే అదంతా ఒకెత్తు; ఈ నేత్ర శిబిర నిర్వహణ ద్వారా జరుగుతున్న సేవ ఒక్కటే ఒకెత్తు.

డాక్టర్ శివారెడ్డి వైద్యబృందం నిర్వహిస్తున్న 60వ నేత్ర శిబిరమట ఇది. అంటే గోల్డెన్‌జూబ్లీ జరుపుకున్నారన్నమాట. మరో విశేషం— వారు గ్రామీణప్రాంతాల్లో ఏర్పరచిన మొట్టమొదటి నేత్రశిబిరంకూడా ఇదే! శివారెడ్డి వైద్యబృందంలో నల్గురు సీనియర్ అసిస్టెంట్ సర్జన్లు, అర్గురు పోస్టు గ్రాడ్యుయేట్లు, పదిమంది నర్సులు వగైరా సిబ్బంది వుంది. ఈ బృంద నిర్వాహకుడు, శిబిరానికంతటికీ ప్రాణవాయువు డాక్టరు పి. రంగారెడ్డి. రంగారెడ్డి లేకపోతే శివారెడ్డిలేడు; నేత్రశిబిరమూలేదు.

7 తేది ప్రారంభమైన విద్యానగర్ నేత్ర శిబిరంలో 9 తేదిదాకా 6059 మంది రోగులను పరీక్షించారు; 998 మందిని ఆపరేషన్లకు ఎన్నిక చేశారు. 10, 11 తేదుల్లో ఆపరేషన్లు జరిగాయి; 17 తేదిదాకా చికిత్స జరుగుతుంది. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుండి రాత్రివాగా పొద్దుపోయినదాకా ఆపరేషన్ మహోయజ్ఞమా అనిపిస్తుంది. హైదరాబాదు సరోజినీదేవి ఐ హాస్పిటల్ పునాదుల్లో పాతిపెట్టిన విద్యానగర్ పునఃస్థాపితం చేశారా అనిపించింది. తెలుగు సంస్కృతాంధ్రుల ఓరియంటల్ కాలేజి హాస్టల్ వార్డుగా మారి పోయింది. ఎన్. బి. కె. ఆర్. కాలేజి ఇన్ పేషంట్ వార్డుగా పరకాయప్రవేశం చేసింది. కాలేజీ లేబొరేటరీ ఏకైకంగా ఆపరేషన్ థియేటరైంది, అత్యాధునాతనమైన క్రయోసర్జికల్ యూనిట్ వగైరాలు ఏర్పర్చారు. రోగులందరికీ, ఒక్కోరోగితో ఒక్కొక్క అటెండెంటుకు ఉచిత భోజన వసతులు, ఆపరేషన్లు చేయబడ్డవారికి ఉచితంగా కళ్ళద్దాలు ఇవ్వాలనుకుంటు యిద్దారు. ప్రభుత్వం 10 వేలు మంజూరు చేసిందట. ఎస్. వి. యూనివర్సిటీ 6 వేలు, ఢిల్లీ-జిందాల్ ట్రస్టు వారు రు 2100 లు, గూడూరు రైతుసంఘంవారు రెండువందల కళ్ళద్దాలు ఇచ్చారట. ఇంకా 30వేల దాకా చందాలు గిందాలు, 50, 60 బస్తాల బియ్యం వసూలు చేసినట్టున్నారు. మొదటి మూడు రోజులు శ్రీ పెమ్మసాని రామశేషరెడ్డి రోగులకు భోజనాలు పెట్టారట. హైదరాబాదు సరోజిని ఆస్పత్రివారేగాక, తిరుపతి ఆస్పత్రినుండి ఒకడాక్టరు; మన ఎ. బి. ఎం., సెంట్ జోసఫ్స్, విద్యానగర్,

—కొరవ 8 వ పేజీలో



రమ — మహీధర్

## రమ-మహీధర్ కళ్యాణము

మద్రాసు, విఖ్యాత 'సవేరా' హోటల్ డైరెక్టరు, మైకామైనరు శ్రీ ఎం. రామరాఘవరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి రమకు; గూడూరు-మైకా ప్రముఖుడు,మాజీ ఎం.ఎల్.సి. శ్రీ ఎస్. వి. కృష్ణారెడ్డి ఏకైకపుత్రుడు చిరంజీవి మహీధర్ (ఎం. కాం.) కు 7 తేది మద్రాసు ఎత్వర్డు ఇలియట్స్‌రోడ్డులోని రాజేశ్వరి కళ్యాణమండపంలో వివాహం వైభవోపేతంగా జరిగింది.

పెండ్లికి నెల్లూరు-గూడూరు అశేష బంధుమిత్ర అధికార అభిమానకోటి కాక; తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షా, మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, వున్నతాధికారులు, కవులు, కళాకారులు, అగ్రసినీనటీనటులువచ్చి వధూవరులను ఆశీర్వదించారు. వివాహం నేత్రపర్వంగా, అపూర్వంగా జరిగింది.



తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షా తో నవవధూవరులు: చిత్రంలో వరుసగా వరునితండ్రి శ్రీ ఎస్.వి. కృష్ణారెడ్డి, అమ్మాయి రమ, అబ్బాయి మహీధర్, గవర్నరు శ్రీ షా, వధువుతండ్రి శ్రీ ఎం. రామరాఘవరెడ్డి.

# నెల్లూరు రిట్రెడింగ్ కంపెనీ

## ఫ్యాక్టరీ: పాలిటెక్నిక్ ఎదురుగా-నెల్లూరు

అత్యాధునిక యంత్ర పరికరాలతో, సాంకేతిక నిపుణులతో నెల్లూరులో నెలకొల్పబడిన

మొదటి రిట్రెడింగ్ కంపెని

**4-8-74 తేది కలెక్టరు శ్రీ కె. ఓబయ్య ఐ. ఎ. యస్. గారిచే**

ప్రారంభోత్సవం జరుపబడి పనిచేయుచున్నది.

# మా షోరూమ్

పొగతోటలో (టెలిగ్రాఫ్ ఆఫీసు ప్రక్కన) తెరువబడినది.

## మీ రిట్రెడింగ్ ఆర్డర్లు ఇక్కడేయిచ్చి,
## ఇక్కడె డెలివరి తీసుకోవచ్చును

24 గంటలలో రిట్రెడింగ్ చేసి ఇవ్వబడును

బస్సులు, ట్రక్కులు, కార్లు, స్కూటర్లు, ట్రాక్టర్లు వగైరా అన్నిరకాల టైర్లు

రిట్రెడ్ చేయబడును.

గమనించండి: మా రిట్రెడింగుకు నూటికి నూరుపాళ్ళు గ్యారంటీగలదు!

మోపూరు రఘునాథరెడ్డి
పార్టనర్.

కాటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎం. ఎ.
మేనేజింగ్ పార్టనర్

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 120, Thipparajuvari Street, Nellore, A. P.